## క్లుప్తంగా

### 16న నాటక ప్రదర్శనలు

**గుడివాడటౌన్:** గుడివాడ స్పందన ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాటక ప్రదర్శనలు జరుగుతాయని స్పందన అధ్యక్ష కార్యదర్శులు జి.బాబూ శ్రీకర్, నరహరశెట్టి ప్రసాద్ తెలిపారు. స్థానిక రాజేంద్రనగర్ 2వ లైన్‌లోని జీవీ పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాలులో ఆదివారం సాయంత్రం ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. హైదరాబాద్‌కు చెందిన కళాంజలి సంస్థ ఆధ్వర్యంలో రైతేరాజు, ది అమెచ్యూర్ డెమోక్రటిక్ అసోసియేషన్ చిలకలూరిపేట వారిచే ఆకలితో సరదాగా నాటికలు ప్రదర్శిస్తారన్నారు. నాటక ప్రియులు పాల్గొనాలని కోరారు.

### ట్రిపుల్ ఐటీలో నాగ సురేంద్రకు సీటు



**మండవల్లి:** శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో మకరం లక్ష్మీ నాగ సురేంద్ర నాయుడు ఈ ఏడాది ఓపెన్ క్యాటగిరిలో సీటు సాధించాడని లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నాగలక్ష్మి పేర్కొన్నారు. నాగ సురేంద్ర గతేడాది లింగాల హైస్కూల్‌లో విద్యనభ్యసించాడన్నారు. విద్యార్థిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

### దాతల సహకారం అభినందనీయం



**పామర్రు:** మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దాతలు అందజేస్తున్న సహకారం అభినందనీయమని పామర్రు ఎంఈవో పద్మ రాణి అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి సయ్యద్ షకూర్ హుస్సేనీ ఆయన తల్లిదండ్రుల పేరున రూ.8 వేలు విలువైన వాటర్ ఫిల్టర్, సీలింగ్ ఫ్యాన్, విద్యార్థులకు నోట్స్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. దాతల సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం దాతను ఎంఈవో, హెచ్‌ఎంలు సత్కరించారు. హెచ్‌ఎం షేక్ ముస్తఫా, పోయట్ హుస్సేని, షాహీనా, తాహీర్ పాల్గొన్నారు.

### మొవ్వలో భారీ వర్షం



**మొవ్వ:** మొవ్వలో గురువారంవేకువ జామున ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పలు రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. 4 గంటల పాటు కురిసిన వర్షంతో పలు రహదారులు నీటి సంద్రంగా మారాయి. ఈ నెలలో అత్యధికంగా 9 సెంటీమీటర్ల వర్షం పాతం నమోదైంది. మండలంలోని కూచిపూడి–పెడసనగల్లు రహదారి, కాజ ప్రధాన కూడలి, కారకంపాడు–పెదముత్తేవి రోడ్డు, కూచిపూడి–మొవ్వ రహదారులు ప్రమాదకరంగా మారాయి.

# ‘జగనన్న సురక్ష’తో సత్వర సేవలు

#### ఎమ్మెల్యేలు కైలే, డీఎన్నార్

**పమిడిముక్కల:** జగనన్న సురక్షతో ప్రజలకు సత్వర సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, డీఎన్నార్ అన్నారు. తాడంకి సచివాలయంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కైలే పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, గతంలో జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, నాయకులు చిన్నచూపు చూసేవారని అన్నారు. గతానికి, నేటికీ తేడాను గమనించాలన్నారు. దరఖాస్తు చేసుకొన్న 500 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీలు కూచిపూడి శ్రీలక్ష్మి, మేరుగ లక్ష్మి, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు బొర్రా చినబాబు, నాయకులు యేనుగ మస్తాన్‌రావు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, కార్యదర్శి సునీత, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తాడంకిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



వణుదుర్రులో సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

**1,300 మందికి ధ్రువీకరణ పత్రాలు**

**పామర్రు:** స్థానిక సచివాలయం–3లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కూనపరెడ్డి స్వరూపరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందిస్తున్నామన్నారు. 1,300 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, సర్పంచ్, ఉప సర్పంచ్ కె.కస్తూరి, డి.బాల వెంకటేశ్వరరెడ్డి, ధనాల కృపావతి, కూసం సుబ్బారెడ్డి, గ్రామ కార్యదర్శి సలీం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

**భూషణగుళ్లలో జగనన్న సురక్ష**

**భూషణగుళ్ల(పెదపారుపూడి):** మండలంలోని భూషణగుళ్ల సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అత్యంత అవసరమైన సేవలను నేరుగా అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సురక్ష మండల ప్రత్యేకాధికారి ఎంఎస్ దివాకర్, ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, తహసీల్దార్ వి.నాగభూషణం, ఎంపీటీసీ వేమూరి మోహన్, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్ చేబ్రోలు సుజాత, దొండపాటి రాంబాబు, సర్పంచ్‌లు జువ్వనపూడి రాజు, గోళ్ల సోమేశ్వరరావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**సురక్షను సద్వినియోగం చేసుకోండి**

**మండవల్లి:** జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డీఎన్నార్ తెలిపారు. మండవల్లి గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మండవల్లిలో వివిధ పథకాల ద్వారా రూ.2 కోట్ల 73 లక్షల 23 వేలు ఖర్చు చేశామన్నారు. గతంలో 110 మందికి ఇచ్చిన 4 ఎకరాల 25 సెంట్ల స్థలంలో పూడిక పనులు త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, సర్పంచ్ మెండా రూన్సీ, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి రాజు, ఉప సర్పంచ్ జొన్నలగడ్డ నాగలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు బి.గోకర్ణయాదవ్, ఎంపీటీసీ దత్తాడ నరసింహారావు, అధికారులు పాల్గొన్నారు.

**300 మందికి ధ్రువీకరణ పత్రాలు**

**ముదినేపల్లిరూరల్:** మండలంలోని వణుదుర్రు సచివాలయం వద్ద జగనన్న సురక్ష గ్రామసభ గురువారం నిర్వహించారు. సభలో ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ప్రజలకు ఇళ్ల వద్దే ధ్రువీకరణ పత్రాలను అందించే గొప్ప కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. 300 మందికిపైగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, ఎంపీటీసీ గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఈడే నాగమణి, నాయకులు మోట్రు ఏసుబాబు, లేళ్ల ఆంజనేయులు, నంగెడ్డ మునిబాబు, చిత్తజల్లు భాస్కరరావు, దారం సుబ్బారావు, అర్జంపూడి శివ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పి.మల్లీశ్వరీ పాల్గొన్నారు.

**జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం**

**కైకలూరు:** జగనన్న సురక్షతో ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే డీఎన్నార్ అన్నారు. కైకలూరు మండలం పెంచికలమర్రు, కలిదిండి మండలం వెంకటాపురం సచివాలయాల వద్ద గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం పెంచికలమర్రు గ్రామంలో రూ.32 లక్షలతో వివిధ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, నాయకులు ముంగర నరసింహారావు, సర్పంచ్ జయమంగళ కాసులు, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్లాని పార్థసారథి, ఎంపీటీసీ సభ్యుడు సాదు కొండయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, అధికారులు పాల్గొన్నారు.

**కొనసాగుతున్న జగనన్న సురక్ష**

**గుడివాడటౌన్(నందివాడ):** నందివాడ మండలం లక్ష్మీనరసింహపురం గ్రామంలో ఇలపర్రు సర్పంచ్ నత్తా మరియమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపీపీ పెయ్యల ఆదాం, తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీవో కేవీ కోటేశ్వరరావు పాల్గొని 678 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఉప సర్పంచ్ సీహెచ్ పెద్దిరాజు, నాయకులు కె.నాగరాజు, పి.రోమేశ్వరరావు, సీహెచ్ నాగూర్‌బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జగనన్న సురక్ష పేదలకు వరం



**గుడివాడరూరల్:** జగనన్న సురక్ష పథకం నిరుపేదలకు వరం లాంటిదని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. మండలంలోని బిళ్లపాడు సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న 927 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను ఎంపీపీ, జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, తహసీల్దార్ ఆంజనేయులు అందజేశారు. ఎంపీపీ పుష్పరాణి, జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగనన్న కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో వెంకటరమణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ చుక్కా నాగలక్ష్మి, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రాధాన్యం



వణుదుర్రులో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డీఎన్నార్, ప్రజాప్రతినిధులు

**ముదినేపల్లిరూరల్:** నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని వణుదుర్రులో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన పక్కా డ్రెయిన్‌ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి సచివాలయ పరిధిలో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టగా 50 శాతానికి పైగా పనులు పూర్తిచేసి ప్రారంభించినట్లు తెలిపారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, సర్పంచ్ ఈడే నాగలక్ష్మి, ఎంపీటీసీ గుమ్మడి వెంకటేశ్వరరావు, నాయకులు మోట్రు ఏసుబాబు, లేళ్ల ఆంజనేయులు, కోమటి విష్ణువర్ధన్, దాకరపు శ్రీనివాసరావు, నంగెడ్డ మునిబాబు, దాసరి శ్రీను, సాక్షి సాయిబాబు, ఈడే పూర్ణ, దివి సతీష్ పాల్గొన్నారు.

**పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణ పనుల పరిశీలన**

**మండవల్లి:** మండవల్లిలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ స్థలంలో పూడిక పనులను ఎమ్మెల్యే డీఎన్నార్ పరిశీలించారు. పనుల వివరాలను సీఐ వైవీవీఎల్ నాయుడు, ఎస్ఐ టి.రామకృష్ణ ఎమ్మెల్యేకు వివరించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, మెండా సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి రాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బి.గోకర్ణయాదవ్, ఎంపీటీసీ దత్తాడ నరసింహారావు, చేబోయిన వీరరాజు, కొల్లా సాయి, దూసనపూడి నాంచారయ్య పాల్గొన్నారు.

### పామర్రు యూనియన్ బ్యాంక్ రీజియన్‌లో ప్రథమ స్థానం

**పామర్రు:** పామర్రులోని యూనియన్ బ్యాంక్ శాఖలో ఒక్క రోజులో 139 మంది బ్యాంక్ ఖాతాదారుల జీవిత రక్షణకు హెల్త్ ఇన్సూరెన్సు పాలసీలు ఇప్పించి మచిలీపట్నం యూనియన్ బ్యాంక్ రీజియన్ పరిధిలో ప్రథమ స్థానం సాధించిందని యూనియన్ బ్యాంక్ మేనేజర్ జి.శేషగిరిరావు తెలిపారు. గురువారం పామర్రు శాఖలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం బ్యాంక్‌లో వేడుకలు జరిపారు. బ్యాంక్ అధికార ప్రతినిధులు వసుధ బసవేశ్వరరావు, పీఎస్‌డీ మల్లిక, శ్వేతశ్రీ, పాలకొల్లు రవీంద్ర, సిబ్బంది రమణమ్మ, బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# వలంటీర్ సేవలు వెలకట్టలేనివి

**పమిడిముక్కల/పామర్రు/మండవల్లి:** వలంటీర్లు అందిస్తున్న వెలకట్టలేనివని అన్ని వర్గాల ప్రజలు వాపోతున్నారు. సీఎం జగన్ ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ అంతలా ఆదరణ పొందుతోంది. ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారు జామునే లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా చెప్పిన వెంటనే పరిష్కరిస్తున్నారు. కరోనా సమయంలో వలంటీర్లు ఎనలేని సేవలు అందించారు. మంచి చేస్తున్న వారిపై నిందలు వేయడం తగదన్నారు. రాజకీయాలు ఉంటే రాజకీయంగానే ఎదుర్కోవాలని, ఎన్నో సేవలందిస్తున్న వలంటీర్లు మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం మానుకోవాలని చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు పలువురు హితవు పలికారు.

### కష్టకాలంలో ఆసరాగా ఉంటున్నారు



నాకు భార్య లేదు. ఉన్న ఒక్క కుమార్తెకు వివాహం చేసి పంపించేశాను. ఒంటరిగా ఉంటున్నాను. అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు మా వలంటీర్ ఆర్.గోపి ప్రతీ రోజు ఇంటికి మందులు, ఆహారం తదితరాలను అందించారు. నిస్వార్థ సేవలు అందిస్తున్న వలంటీర్లపై పవన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం.

– అబ్దుల్ హమీద్, పామర్రు

### వలంటీర్ వల్లే పథకాలు వస్తున్నాయి



మాది పేద కుటుంబం. నాకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె తొమ్మిదో తరగతి చదువుతుంది. మా వలంటీర్ శ్రీరామదుర్గ మాకు ప్రభుత్వ పథకాలు అన్నీ వివరిస్తూ మా కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటుంది. వలంటీర్ వల్లే అన్ని పథకాలు వస్తున్నాయి.

– చిగురుపాటి ప్రశాంతి, మండవల్లి

# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా జగనన్న పాలన

**పమిడిముక్కల:** గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని తాడంకి గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, జీఎస్‌బీ రోడ్లు, తాగునీటి పైప్‌లైన్‌ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాలు, వలంటీర్ల ద్వారా ప్రజల ఇంటి ముంగిటకే సేవలు అందుతున్నాయన్నారు. గ్రామాభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరు చేస్తానన్నారు. జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీల ఆధ్వర్యంలో గ్రామంలో గతంలో లేనంతగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద మంజూరైన ట్రాక్టర్‌ను సీహెచ్‌సీ గ్రూపుకు అందజేశారు. ఉయ్యూరు కౌన్సిలర్ డాక్టర్ జంపాన పూర్ణిమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీఆర్ డీఈ శ్రీనివాసరావు, ఏఈ శరాబందిరాజు, జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు బొర్రా చినబాబు, నాయకులు యలమంచిలి గణేష్, మారపాక మహేష్, యేనుగ మస్తాన్‌రావు, కొడాలి రాంబాబు, కూచిపూడి వీరాస్వామి పాల్గొన్నారు.



తాడంకిలో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కైలే, ప్రజాప్రతినిధులు

### నేడు పామర్రులో మంత్రి రోజా పర్యటన

**పామర్రు:** రాష్ట్ర మంత్రి, కృష్ణా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆర్కే రోజా శుక్రవారం ఉదయం పామర్రులో పర్యటించనున్నారు. పామర్రులోని నిర్మించిన సచివాలయం–1 భవనాన్ని ఆమె ప్రారంభిస్తారు. అనంతరం విజయవాడ రోడ్డులోని ఆరేపల్లి కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి అభివృద్ధిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జోగి రమేష్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.

### వెంకటేశ్వరస్వామికి విశేష పూజలు

**రాపర్ల(పామర్రు):** మండల పరిధి రాపర్ల గ్రామంలో వేం చేసి ఉన్న గణ్యశ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో గురువారం విశేష పూజలను చేశారు. తొలుత స్వామికి పంచామృతాలు, నవరసాలు, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా అభిషేకాలను చేశారు. అనంతరం స్వామివారికి శతసహస్త్ర నామాలతో విశేష పూజలను జరిపారు. ఆలయ నిర్వాహకులు కాకర్ల విజయమాధురి, కాకర్ల మాధవి, కాకర్ల బలరామమూర్తి, కె శివయ్యలు పాల్గొని పూజలను చేశారు. ఆలయ అర్చకుడు పద్మాకర్, భక్తులు బి.గోపాల్, బి.బాలాకుమారి, బి.నవ్య పాల్గొన్నారు.

### రోటరీ క్లబ్ కూచిపూడి అధ్యక్ష,కార్యదర్శుల ఎంపిక



రామాంజనేయులు, రవిబాబు

**కూచిపూడి(మొవ్వ):** కూచిపూడి రోటరీ క్లబ్ 2023–24 నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా కత్తిక రామాంజనేయులు, వీరాబత్తిన రవిబాబులు ఎంపికయ్యారు. ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి మొవ్వ మండలం పెదపూడిలోని వర్తక సంఘం కల్యాణ మండపంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడివాడ రోటరీ క్లబ్ మెంబర్ జి.బాబు శ్రీధర్, గవర్నర్ జి.రవీంద్రలు పాల్గొని నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు. అలాగే కూచిపూడి రోటరీక్లబ్‌కు బాబు శ్రీధర్ రూ.12 లక్షల విలువైన మహాప్రస్థానం వాహనాన్ని అందజేస్తామన్నారు. యూత్ యాక్టివిటీస్ చైర్‌ను బెల్లకొండ వెంకటేశ్వరరావుకు, మెంబర్‌షిప్ చైర్‌ను మాజీ అధ్యక్షుడు భట్లపెనుమర్తి వెంకట రామ శేషసాయి, వైస్ ప్రెసిడెంట్ పిన్నమనేని గోపాలకృష్ణ, ట్రెజరర్‌గా శ్రీకాకుళపు శ్రీనివాసరావులను నియమించారు.

### విద్యార్థులకు ముగిసిన శిక్షణ



**గుడివాడటౌన్:** స్థానిక ఏఎన్నార్ కళాశాలకు చెందిన 10 మంది ఎన్‌సీసీ కేడెట్స్ ఆర్మీ అనుబంధ సంస్థ శిక్షణ పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్‌లో జరిగిన ఈ క్యాంప్‌లో కళాశాలకు చెందిన డి.దుర్గాప్రసాద్, కె.శ్రవంత్‌కుమార్, ఎస్.జగదీశ్వర్, జి.భార్గవ్, జె.యశ్వంత్, కె.చందు, ఎం.చరణ్, ఎస్‌వీఎస్ కృష్ణ, ఎస్.నాగసాయి కుమార్, జి.సురేష్ విజయవంతంగా శిక్షణ ముగించారన్నారు. విద్యార్థులను కళాశాల యాజమాన్యం గురువారం సత్కరించింది. కళాశాల కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, కళాశాల గౌరవ సలహాదారు ఎస్.శంకర్, ఎన్‌సీసీ కేర్ టేకర్ సలీమ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి



**భూషణగుళ్ల(పెదపారుపూడి):** పశు పోషకులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని జిల్లా పశువైద్యాధికారి ఎంఎస్‌ఏ దివాకర్ తెలిపారు. మండలంలోని భూషణగుళ్ల పశు వైద్యశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పశు వైద్యశాలలో ఉన్న మందులను పరిశీలించారు. పశువులకు వ్యాక్సిన్ అందించాలని సూచించారు. పశు వైద్యశాలలో వైద్యులు అందుబాటులో ఉండి పాడి రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. సిబ్బంది పాల్గొన్నారు.

### సిరి మహాలక్ష్మీదేవికి సారె సమర్పణ



కలిదిండి సిరి మహాలక్ష్మికి ఆషాఢ సారె సమర్పిస్తున్న మహిళలు

**కైకలూరు:** కలిదిండి సిరి మహాలక్ష్మీదేవికి వాసవీ క్లబ్ వనితా గోల్డ్ ఆధ్వర్యంలో ఆషాఢ సారెను గురువారం సమర్పించారు. క్లబ్ అధ్యక్షురాలు నీలి మాధవి ఆధ్వర్యంలో మేళతాళాలతో ఊరేగింపుగా సారెను తీసుకొచ్చారు. అర్చకుడు అగ్నిహోత్రం గోపి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వసంత లక్ష్మీ, పద్మావతి, మంగతాయారు, రాజేశ్వరి, పార్వతి, శైలజా, శ్రీదేవి, నాయకులు భోగేశ్వరరావు, చక్క జగన్, కర్రి బుజ్జి పాల్గొన్నారు.

### వైభవంగా శాంతి కల్యాణోత్సవం



**ముదినేపల్లిరూరల్:** ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం – చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల శాంతి కల్యాణోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటీ వీరభద్రశర్మ ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపారు. ఆలయ చైర్మన్ శొంఠి నాగరాజు, సహాయ కమిషనర్ నేల సంధ్య, పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించారు. ముదినేపల్లికి చెందిన కూనపురెడ్డి శ్రీహరిదాసు, సత్యఅంజనీదేవిల జ్ఞాపకార్థం నూకల శ్రీకాంత్, రవికాంత్ నిత్యాన్నదానానికి రూ.1,00,005 విరాళాన్ని ఆలయ చైర్మన్ శొంఠి నాగరాజుకు అందజేశారు. దాతలను స్వామివారి శేషవస్త్రాలు, మొమెంటోతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.

### విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి



**పామర్రు:** విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పామర్రు ఎంఈవో–2 పద్మ రాణి అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్ర భవనంలో గురువారం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో బేస్ లైన్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. వచ్చిన సమాచారాన్ని అకడమిక్ మానిటరింగ్ యాప్‌లో ఈనెల 22 నాటికి నమోదు చేయాలని చెప్పారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.






